ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం, జనవరి 26, 2026 పేజీలు: 10

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్
# గెలుపు ఖాయం

- మంత్రి ఉత్తమ్ కుమార్ ధీమా
- ప్రజలకుఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నాం
- నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట
- రాష్ట్రంలో అన్ని మున్సిపల్‌లు గెలుస్తాం

2 లో



# రైతు భరోసాఎప్పుడు..?
## యాసంగిలో పెట్టుబడి కోసం రైతుల ఎదురుచూపులు



**రాజంపేట జనవరి 25 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో యాసంగి సాగు పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే ఆరుతడి పంటల విత్తనాలు పూర్తికాగా, వరినాట్లు కూడా ముగింపు దశకు చేరుకున్నాయి. అయితే సాగు పనులు ఉధృతంగా సాగుతున్న సమయంలో పెట్టుబడికి చేతిలో డబ్బులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానాకాలం సీజన్?లో అధిక వర్షాలు, చీడపీడల ప్రభావంతో పంటలు దెబ్బతిని దిగుబడులు తగ్గడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఫలితంగా ప్రస్తుతం యాసంగి పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయడానికి కూడా చేతిలో చిల్లిగవ్వ లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారు. సాగు ఖర్చుల కోసం ఇప్పటికే బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులకు మరోసారి క్రాప్?లోన్? లభించని పరిస్థితి ఏర్పడింది. చేసేదిలేక ప్రైవేటు అప్పులు,

-మిగతా 2లో..

## నిజామాబాద్ గడ్డమీద
# కాంగ్రెస్ జెండా

మేయర్ సీటును కైవసం చేసుకుంటాం: ఎమ్మెల్యే భూపతి రెడ్డి




2 లో

# ఎంఎస్ఎన్ పరిశ్రమ ముద్దు.. ఫ్యూజన్ పరిశ్రమ వద్దు

- గత 15 సంవత్సరాల క్రితం అనుమతులు
- భవిష్యత్తును అంచనా వేయకుండానే పరిశ్రమ స్థాపన
- ఫలితం పర్యావరణ కాలుష్యం, ప్రజారోగ్యం బేజారు
- ఉన్న కంపెనీ వద్దు అంటే మరో కంపెనీకి పరిమిషన్



2 లో

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**ఆర్మూర్, జనవరి 25(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్,భీంగల్, మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది నాయకులు కార్యకర్తలు కష్టపడాలి సన్నాహక సమావేశం లో జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ దిశా నిర్దేశం సమవేషం లో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ,ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని తెలిపారు.మహేష్ గౌడ్ వారి ఉత్తమ్?కుమార్ రెడ్డి ,సహకారంతో ఆర్మూర్?కు అవసరమైన నిధులు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయిస్తామని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై పనిచేసే నాయకులకే కాంగ్రెస్ పార్టీ టికెట్లు వస్తాయని అన్నారు.బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి మాట్లాడుతూ,పార్టీ కోసం కష్టపడ్డ మాజీ కార్యకర్తలకు, ప్రజల్లో ఉండే నాయకులకు టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిబద్ధతతో పనిచేసిన వారికే న్యాయం జరగాలని అన్నారు.పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ టికెట్లు కొత్తవారికీ, పాతవారికీ రెండింటికీ వస్తాయని తెలిపారు.ఆర్మూర్ కాంగ్రెస్?కు బలమైన అడ్డా అని, ఇక్కడ నుంచి కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని అన్నారు. ఉన్న ఎమ్మెల్యే ఎవరో తనకు తెలియదని వ్యాఖ్యానిస్తూ,వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో ఆర్మూర్?ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, రుణమాఫీ, రైతు బోనస్ వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని తెలిపారు. ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని అన్నారు. పార్టీ టికెట్లు ప్రజల్లో ఉండే వారికే ఇస్తామని, నాయకులతో కాదు ప్రజలతో ఉండాలని సూచించారు. బీ--ఫారమ్?లు నేరుగా అభ్యర్థుల ఇంటికే వస్తాయని తెలిపారు.ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్?కుమార్ రెడ్డి మాట్లాడుతూ,



ఆర్మూర్--బాల్కొండ నియోజకవర్గాలను కలిపి ఈ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ రెండు నియోజకవర్గాల్లో తప్పకుండా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఆర్మూర్?కు గొప్ప చరిత్ర ఉందని, ఈసారి ఆర్మూర్?లో కాంగ్రెస్ పార్టీ క్లిన్? స్వీప్ చేస్తుందని అన్నారు.సునీల్ రెడ్డి నాయకత్వంలో 12 మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్సీ వెంకట్ ,రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ,మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


# ఎంఎస్ఎన్ పరిశ్రమ ముద్దు.. ఫ్యూజన్ పరిశ్రమ వద్దు





**భిక్కనూరు,జనవరి 25 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలో గత నెల రోజులుగా జరుగుతున్న వాడి వేడి చర్చ ఫ్యూజన్ ఫార్మా పరిశ్రమ రద్దు కోసం 18 గ్రామాల ప్రజలు చేస్తున్న యుద్ధం. కానీ వీరి ధోరణి చూస్తుంటే ఎం ఎస్ ఎన్ పరిశ్రమ ముద్దు - ఫ్యూజన్ ఫార్మా పరిశ్రమవద్దు అన్నట్టుగా ఉంది. ఎంఎస్ఎన్ అనే పరిశ్రమ మూతపడితే ముఖ్యంగా పెద్ద మల్లారెడ్డి, కంచర్ల, ఇస్సన్నపల్లి,మల్లుపల్లి, అయ్యవారిపల్లి, కాచాపూర్ గ్రామాలలోని ప్రజల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టినట్లే. భవిష్యత్తులో రాబోయే అనర్థాలను ఊహించకుండా 15 సంవత్సరాల క్రితం అనుమతులతో నిర్మించిన ఎమ్మెస్ ఎన్ పరిశ్రమను ఇకనైనా పర్యావరణ శాఖ అధికారులు గుర్తించి, పరిశ్రమ లైసెన్స్ ని రద్దు చేస్తే మండల గ్రామాల ప్రజల ప్రాణాలను కాపాడినట్లే. గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం మేరకు జనావాసాలకు వంద కిలోమీటర్ల దూరంలో పరిశ్రమలు స్థాపించాలని చెప్పగా, ఆ మాటలను బేఖాతరు చేస్తూ భిక్కనూరు మండలంలో చిన్న పరిశ్రమ అని చెప్పి, ఈరోజు జిల్లా స్థాయిలోనే అతిపెద్ద పరిశ్రమ ఎంఎస్ఎన్ కాగా, పరిశ్రమలో ఉపాధి మాట దేవుడెరుగు కానీ, దాని నుండి వెలువడే వాయు కాలుష్యంతో ఎంతోమంది అనారోగ్యానికి గురి కావడం జరుగుతుంది. జనవరి 14వ తారీఖున గుల్ల బాగయ్య అనే వ్యక్తి ఎం ఎస్ ఎన్ పరిశ్రమ నుండి వెలువడిన వాయు కాలుష్యం వల్ల చనిపోవడం జరిగిందని, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి కొత్త పరిశ్రమ నిర్మాణాన్ని ఆపడమే కాకుండా, వాయు కాలుష్యానికి మూల కారణమైన ఎంఎస్ఎన్ పరిశ్రమను కూడా రద్దు చేసే విధంగా మండల ప్రజలందరూ ఏకతాటిపై కి వచ్చి మండల జేఏసీ ఏర్పాటు చేయగానే ఎం ఎస్ ఎన్ పరిశ్రమ లాక్ డౌన్ చేపించేలాగా చర్యలు తీసుకోవాలి. అదే జరిగితే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మండల ప్రజల తీర్పు గర్జనల జిల్లా మొత్తానికి వినిపిస్తుంది. అని కంచర్ల గ్రామానికి చెందిన గొల్ల మహేందర్ యాదవ్ తెలిపాడు. కాబట్టి యువత ముందుకు వచ్చి చురుకుగా వ్యవహరించి, ఈ రెండు పరిశ్రమలను మండలంలో లేకుండా చేయాలని, తద్వారా మండల ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించిన వాళ్ళం అవుతామని ఆవేదన వ్యక్తం చేశాడు. అదేవిధంగా ప్రజా సమస్యలపై ప్రతిక్షణం పోరాడుతూ,ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే దిశగా “ప్రజా జ్యోతి”చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించాడు.



# రైతు భరోసాఎప్పుడు..?

అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చి దుక్కులు, ట్రాక్టర్? కిరాయిలు, కూలీల వేతనాలు చెల్లిస్తున్నారు. కొందరు రైతులు పంట చేతికి వచ్చాక డబ్బులు ఇస్తామంటూ ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు అప్పుగా తెచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే రైతు భరోసా సకాలంలో అందితే కొంతలో కొంతైనా ఊరట లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత వానాకాలం సీజన్?లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా అందించగా, ఈ యాసంగి సీజన్?కు ఇప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాలేదు. సంక్రాంతి వరకు రైతు భరోసా అందజేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. యాసంగి సీజన్? ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా పెట్టుబడి సాయం అందక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. సాగు పనులు అత్యంత కీలక దశలో ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని మండల రైతులు కోరుతున్నారు. కోతి బాలరాజు, గడ్డమీది స్వామి (రైతులు) మాట్లాడుతూ,

“వానాకాలం సీజన్?లో నష్టపోయిన రైతులకు యాసంగి పెట్టుబడి కోసం డబ్బులు లేవు. ఈ సమయంలో రైతు భరోసా అందితేనే సాగు కొనసాగించగలుగుతాం. ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకోవాలి” అని విజ్ఞప్తి చేశారు.

# నిజామాబాద్ గడ్డమీద కాంగ్రెస్ జెండా

**నిజామాబాద్ రూరల్: జనవరి, 25 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి మేయర్ పదవిని కైవసం చేసుకుంటుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం దశాబ్దకాలం పాటు నగర అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

అన్ని డివిజన్లలో కాంగ్రెస్ జెండా

నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్లతో పాటు, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని భూపతి రెడ్డి పిలుపునిచ్చారు. కార్పొరేటర్ అభ్యర్థులకు టికెట్లు ఎవరికి వచ్చినా అందరూ కలిసి పనిచేసి విజయం సాధించాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు స్పష్టంగా వివరించి ప్రజల్లో విశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు.

ప్రముఖుల హాజరు

ఈ సమావేశంలో రాష్ట్ర నీరుపారుదల శాఖ మంత్రి, సివిల్ సప్లై శాఖ మంత్రి మరియు మున్సిపల్ ఎన్నికల ఇన్?చార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి,
పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ వెంకట్,డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హుందాన్,వ్యవసాయ కమిషన్ సభ్యులు గంగాధర్,రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్యానికి దంత వైద్యుడి సేవ..

### మన ఓటు - మన హక్కు మన బాధ్యతగా ప్రచారం: డాక్టర్ జీవన్

**బాన్సువాడ ఆర్ సి జనవరి 25(ప్రజా జ్యోతి)**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజల కు చేరువ చేయడంలో రుక్మిణి మల్టీ స్పెషాలిటీ దంత వైద్య శాల ఒ ఇంప్లాంట్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోంది. వైద్య సేవలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను భుజా న వేసుకున్న ఈ దంత వైద్య శాల నిర్వాహకులు డాక్టర్ అచ్చు కట్ల జీవన్, పలు సంవత్సరాలుగా "మన ఓటు -- మన హక్కు, ఓటు మనందరి బాధ్యత" అనే నినాదంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్క రించుకుని ఈసారి కూడా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ రుక్మిణి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలలో ఉచిత దంత పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల్లో ఓటింగ్ పట్ల ఆసక్తిని పెంపొందించే ప్రయత్నం చేశారు. డాక్టర్ జీవన్ మాట్లాడుతూ,"ఓటు హక్కు అనేది కేవలం ఒక హక్కే కాదు, అది ప్రతి పౌరుడి బాధ్యత. ఓటు వేయడం ద్వారా మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకుంటాం. యువతతో పాటు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటింగ్?లో పాల్గొనాలి" అని తెలిపారు.వైద్య వృత్తితో పాటు సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకుని చేపడు తున్న ఈ తరహా కార్యక్ర మాలు ఆదర్శంగా నిలుస్తు న్నాయని పలువురు అభి ప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి



తీసుకె ళ్లేందుకు ఒకవైద్యుడు ముందుకురావడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.వైద్యం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతూ, అవగాహన ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా డాక్టర్ జీవన్ చేపడుతున్న ఈ కార్యక్రమం జాతీయ ఓటర్ దినోత్సవానికి మరింత అర్థవంతతను చేకూర్చింది.

## ప్రమాదకర మలుపుల వద్ద రోడ్డు మరమ్మతులు





### వాహనదారులు, ప్రయాణికుల హర్షం

**రాజంపేట జనవరి 25 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామం నుండి కొండాపూర్ (మెదక్)కు వెళ్లే ప్రధాన రహదారిపై చేపట్టిన మరమ్మత్తుల పనులపై వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామ సర్పంచులు లేకపోవడంతో పాటు, గత సంవత్సరం ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు బీటీ రోడ్డుకు ఇరువైపులా మట్టి రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయి, రహదారి అధ్వాన్న స్థితికి చేరుకుంది. ముఖ్యంగా కొండాపూర్ గ్రామాల మధ్యలో ఉన్న పెద్దగుట్ట మలుపుల ప్రాంతం నిత్య ప్రమాదాలకు నిలయంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో పలు రోడ్డు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, నూతనంగా ఎన్నికైన కొండాపూర్ గ్రామ సర్పంచ్ కేసర కృష్ణ, ఉపసర్పంచ్ వెంకా గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ సభ్యుల సహకారంతో రోడ్డు మరమ్మత్తుల పనులు చేపట్టారు. ప్రమాదకరంగా మారిన మలుపుల ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా మొరం పోసి మరమ్మత్తులు చేయడంతో ప్రయాణం సురక్షితంగా మారిందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానికులు, వాహనదారులు గ్రామ పాలకవర్గాన్ని అభినందించారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం





**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 25**

బీబీపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మహాత్మా జ్యోతి బాపులే పాఠశాల పిల్లలతో పాఠశాల మొదలుకొని బస్టాండ్ వద్ద కల ప్రధాన కూడలి వరకు ర్యాలీ గా వచ్చి మానవహారం గా ఏర్పడి ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలనీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్ మాట్లాడుతూ 18సం. నిండిన ప్రతి ఒక్కరూ నమోదు కావాలని మరియు ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా వినియోగించు కోవాలనీ ఆయన తెలిపారు. అనంతరం వయో వృద్ధులకు శాలువాలతో సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, ఆర్ ఐ రాము, మహాత్మా జ్యోతి బాపులే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ ఎదుల్ల సాత్విక సాయి, మరియు వార్డు సభ్యులు మరియు ఆశ వర్కర్లు, సి ఎ లు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవం






**కామారెడ్డి ప్రతినిధి జనవరి 26. (ప్రజాజ్యోతి)**

జాతీయ ఓటర్ దినోత్సవం 2026 సందర్భంగా నిజాం సాగర్ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు ర్యాలీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ ఈ కార్యక్రమం లో పాల్గొన్న తహసీల్దార్ కామర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ఆర్ట్స్ కాలేజీ, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎన్సీసీ క్యాడెట్లు, పిడి మెప్మా,ఐకెపి మహిళలు, బీ.ఎల్.ఓ.లు, వివిధ విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.

## జెసిబితో రోడ్డు పై మట్టి తొలగింపు: ధర్మ తేజ



**బాన్సువాడ ఆర్ సి జనవరి 25(ప్రజా జ్యోతి)**

బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం నాడు బీర్కూర్ - బాన్సువాడ రహదారి సర్పంచ్ ధర్మతేజ ఆదేశాలతో మట్టిని తొలగించారు.ఇటీవలే వరి నాట్లు సీజను కావడం తో కేజీ వీల్ ట్రాక్టర్లు రోడ్ పైకి రావడంతో రహదారిల పై మట్టి పేరుకుపోయి ప్రయాణికదారులకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.గ్రామ పరిశుభ్రత లక్ష్యంగా గ్రామం లో రోడ్లు ను చెత్త,చెదారం ను తొలగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీర్కూర్ - బాన్సువాడ రహదారి పై మట్టి నీ తొలగించటం తో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ తేజ , ఈవో గంగారం, పంచాయతీ సిబ్బంది ప్రవీణ్, కొర్రి కృష్ణ శివకుమార్ యాదవ్, సాయికుమార్, చామకూర రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు రూ.. 5,000 ఆర్థిక సహాయం

**సదాశివనగర్ జనవరి 25 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో అమృత రవళి రాజేందర్ పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయినప్పటికీ, ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ ఆదర్శంగా నిలిచారు.గ్రామంలో ఎవరికైనా మరణం సంభవించిన సందర్భంలో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందిస్తానని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన వారు ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ తన మాటకు కట్టుబడి గ్రామానికి చెందిన ఎడ్ల బాలరాజవ్వ కుటుంబానికి రూ.5,000 నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..

"ఎన్నికల్లో గెలుపు--ఓటములు సహజం, కానీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే అసలైన నాయకత్వం గ్రామ ప్రజల కష్టసుఖాల్లో నేను ఎప్పుడూ తోడుగా ఉంటాను" అని తెలిపారు. వారు చేసిన ఈ సహాయ కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందిస్తూ, ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించడం అభినందనీయమని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా మానవీయ విలువలతో ముందుకు సాగుతున్న వారు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు

# తెల్లోళ్లకు తలొంచని.. 'రాణీ'

**జనవరి 26 రాణిమా గైడిన్ల్యూ జయంతి**

**గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివాసీ రచయితల వేదిక**



**రామారెడ్డి జనవరి 25 (ప్రజా జ్యోతి)**

గత నాలుగేళ్ల క్రితం"ఆజాదీకా అమృత్ మహోత్సవ్" లో భాగంగా భారతీయ సమరయోధులను మననం చేసుకునే క్రమంలో గొప్ప పోరాట యోధురాలు గురించి తెలిసింది. స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ సైన్యంపై పోరాడిన ఏకైక ఆదివాసీ వీరనారి రాణీమా గైడిన్ల్యూ. గిరిజనుల జీవన విధానాన్ని కాపాడటానికి తెల్లదొరల ఆయుధాలకు ఎదురు నిలిచిన ధీరవనిత. నాగా జాతిలోని రాంగ్ మెయిా తెగకు చెందిన రాణీమా దేశం గర్వించదగ్గ గొప్ప యోధురాలు. బ్రిటిష్ సైన్యాలకు వ్యతిరేకంగా ఆమె ప్రదర్శించిన పోరాట పటిమ, ధైర్య సాహసాలు, త్యాగం అసమానం. మణిపూర్ పశ్చిమ ప్రాంతంలోని చిన్న గ్రామంలో 1915, జనవరి 26న జన్మించారు. బాల్యం నుంచే స్వాతంత్ర భావాలను పుణికి పుచ్చుకున్నారు. తొలిసారిగా బ్రిటిష్ ఆర్మీకి అండగా మెసపటేమియా యుద్ధంలో పాల్గొన్నారు. ఇండియాపై తెల్లవాళ్ళ ఆగడాలను ప్రత్యక్షంగా చూసిన ఆమె ఆర్మీ సైన్యానికి వెంటనే రాజీనామా చేసి బయటి కొచ్చారు. అప్పటికే మణిపూర్ ప్రాంతంలో ఆదివాసీల తరఫున పోరాడుతున్న జాదోనాంగ్ తో జతకలిసి హరాకా అనే ఉద్యమ సంస్థను ప్రారంభించారు. బ్రిటిష్ వాళ్లను మన దేశం నుంచి తరిమి కొట్టాలన్నదే సంస్థ లక్ష్యం. మరోవైపు నాగా జాతి ప్రజల్లో అన్నివిధాలా చైతన్యాన్ని రగిలించడంలో అలుపెరగని కృషిచేశారు. ఈ ఉద్యమం మొదలైన కొద్దిరోజుల్లోనే బ్రిటిష్ పాలకులు అక్కసుతో జాదోనాంగ్ ని దేశద్రోహం నేరం కింద అరెస్ట్ చేసి విచారణ జరిపారు. తర్వాత మరణ శిక్ష విధించారు. ఈ సంఘటనతో రాణీమా 17 ఏళ్ల ప్రాయంలోనే ఉద్యమ నాయకత్వాన్ని చేపట్టారు.

**ప్రజలలో ఉన్నా ఆచూకీ చెప్పలేదు..!**

అతిచిన్న వయసులోనే ఆమె సాయుధ బలగాలను సిద్ధం చేసుకొన్నారు. తన పోరాట స్థావరాన్ని బరక్ నదీ సమీపానికి మార్చారు. ఉద్యమంలో పాల్గొన్న గిరిజన, గిరిజనేతర గ్రామాలపై తెల్లోళ్లు విరుచుకుపడ్డారు. ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అయినా, వాళ్లంతా ధైర్య సాహసాలతో రాణీమా నాయకత్వంలో బ్రిటిష్ వాళ్లను ఎదిరించి స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగించారు. హరాకా ఉద్యమం నాగా జాతిలోని ముఖ్య తెగలను ఏక తాటిపైకి తెచ్చింది. ఆదివాసీలపై విదేశీ సంస్కృతి ప్రభావం పడకుండా కాపాడింది. అందుకే మణిపూర్ ప్రజలు ఆమెను దేవతతో సమానంగా చూసేవారు. 'రాణీ' మా అని పిలుచుకునేవారు. ఆమె నేతృత్వంలో మణిపూర్ పశ్చిమ, నాగాలాండ్ దక్షిణ, అసోం ఉత్తర ప్రాంతాల్లో స్వాతంత్రోద్యమ జ్వాలలు తెల్లోళ్ళకు ముచ్చెమటలు పట్టించాయి. ఇంత బలమైన ఉద్యమాన్ని నిర్మించినందుకు రాణీమా పై కక్ష కట్టిన సర్కారు ఆమెను బంధించేందుకు డిప్యూటీ కమిషనర్ జేపీ మీల్స్ ఆధ్వర్యంలో సైన్యాన్ని పంపింది. రాణీమా ఆచూకీ చెప్పిన వారికి నజరానాలను ప్రకటించింది. రాణీమా తమలో ఒకరిగా ఉంటూ తమతో అజ్ఞాతంలో తిరుగుతున్నప్పటికీ ఉత్తర కఛార్ ప్రజలెవరూ ఆమె జాడ చెప్పలేదు. రాణీమా అంటే వారికెంత అభిమానమో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు.



**ఆధునిక ఆయుధాలకు తట్టుకోలేక...!**

1932లో నాగా స్వాతంత్ర్య దళం బ్రిటిష్ అస్సాం రైఫిల్స్ పై దాడి చేసింది. కానీ, నాగాల ఆయుధాలైన కత్తి, డాలు, బాణం ఆంగ్లేయుల ఆధునిక ఆయుధాల ముందు నిలవలేక పోయాయి. వేలమంది నాగాలు వీర మరణం పొందారు. తర్వాత రాణీమా ఉత్తర మణిపూర్, నాగాల కేంద్ర స్థానమైన కోహిమాల్లో పర్యటిస్తూ సాయుధ బలగాలను కూడగట్టుకున్నారు. అసోం రైఫిల్స్ 'హంగ్రమ్' అనే ప్రాంతంలో కట్టెలతో ఒక కోటను ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాణీమా కూడా గట్టి నిర్ణయం తీసుకున్నారు. 'ఇక విజయమో వీర స్వర్గమో' తేల్చుకోవాలనే తెగింపుతో పోలోమీ గ్రామ సమీపంలో ఆమె కూడా ఒక కోటను నిర్మించుకున్నారు. ఆ స్థావరాన్ని కనిపెట్టిన అస్సాం రైఫిల్స్ అకస్మాత్తుగా దాడికి దిగారు. ఇంగ్లీష్ వాళ్ల ఆధునిక ఆయుధాల ధాటికి నాగాలకు ఓటమి తప్పలేదు. రాణీమాను అస్సాం రైఫిల్స్ అదుపులోకి తీసుకొని తొలుత కోహిమాకు ఆ తర్వాత ఇంఫాల్ జైలుకు తరలించారు. జాదోనాంగ్ మాదిరిగానే రాణీమాకూ బ్రిటిష్ సర్కార్ యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. ఇలా 15 ఏళ్ల పాటు ఆమె జీవితం చెరసాలల్లోనే గడిచింది. అయినా హరాకా ఉద్యమం ఏం తగ్గలేదు. 1966లో అజ్ఞాతం వీడిన ఆమె గిరిజన తెగల సంక్షేమం కోసం ఛత్తీస్గఢ్ లో అఖిల భారతీయ వనవాసీ కళ్యాణాశ్రమానికి అనుబంధంగా పనిచేశారు.

**పండిట్ జవహర్లాల్ నెహ్రూ..!**

1937లో అసోంకి వచ్చినప్పుడు రాణీమా దేశభక్తిని మెచ్చుకున్నారు. ఆమెను విడుదల చేయించటం కోసం బ్రిటిష్ ప్రభుత్వంతో మంతనాలు జరిపారు. ఉత్తరాలలో ఆమెను 'నాణేల రాణి' గా ప్రస్తావించేవారు. 1947లో ఆమె టూరా జైలు నుండి విడుదలైంది. దేశానికి ఆమె చేసిన సేవలకు గాను 1972 లో తామ్ర పత్రంతో, 1982లో 'పద్మభూషణ్' తో సత్కరించారు. ఆమె శత జయంతి (1915-2015) సందర్భంగా భారత ప్రభుత్వం నాణెన్ని విడుదల చేసింది. దేశం కోసం, గిరిజనుల స్వేచ్ఛకోసం పోరాడిన రాణిమా 1993, ఫిబ్రవరి 17న తుది శ్వాస విడిచారు. అలుపెరగని సమరం సాగించిన రాణీమా పోరాట చరిత్ర దేశ వ్యాప్తంగా భారతీయులందరికీ స్ఫూర్తి.

## రథసప్తమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పోచారం శ్రీనివాసరెడ్డి



**బాన్సువాడ ఆర్సి, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులో ఉన్న తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా స్వామివారిని సూర్యప్రభ వాహనంపై మాడవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఈ ఊరేగింపుకు తిమ్మాపూర్ కోలాట బృందం ఆధ్వర్యం వహించగా, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం బాన్సువాడ పట్టణంలోని 6వ, 7వ, 13వ వార్డుల్లో పర్యటించిన పోచారం శ్రీనివాసరెడ్డి వార్డు ప్రజలతో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తమ తమ వార్డుల నుంచి సమర్థవంతమైన నాయకులను ప్రజలే ఎంపిక చేసుకోవాలని, అటువంటి నాయకులకు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. వారిని భారీ మెజారిటీతో గెలిపిస్తే భవిష్యత్తులో వార్డులు, పట్టణం మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో బీర్కూర్ మండల, బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, తిమ్మాపూర్ ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## జాతీయ ఓటర్ దినోత్సవం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 25**

బీబీపేట మండలంలోని యాడవరం గ్రామంలో ఆదివారం రోజున జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప ఆయుధం అని తెలిపారు. 18సం.నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని ఓటును హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలనీ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి, మరియు వార్డు సభ్యులు కొత్తపల్లి భాస్కర్, సులోచన, మరియు ఆశ వర్కర్లు, సి ఎ లు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## మూడవ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి జోరుగా ప్రచారం : గాజుల రాజేశ్వర్





**బాన్సువాడ ఆర్సి, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

బాన్సువాడ పట్టణంలోని కొయ్యగుట్ట కాలనీలో మూడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గాజుల రాజేశ్వర్ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ముత్యాల పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకుని ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించగా, ఓటర్ల నుంచి మంచి స్పందన లభించింది. తమ సమస్యలను పరిష్కరిస్తారన్న నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపిస్తామని కాలనీవాసులు ఆశీర్వదించారు.అనంతరం గాజుల రాజేశ్వర్ మాట్లాడుతూ, మూడవ వార్డు ప్రజలు తనపై చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని, మూడవ వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జాతీయ పతాక ఆవిష్కరణ ఆహ్వానం

## ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా



**రామారెడ్డి జనవరి 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జాతీయ పతాక ఆవిష్కరణ సందర్భంగా మండల అధికారులు, అనధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, సెక్రటరీలు, వార్డు మెంబర్లు, పాత్రికేయ మిత్రులు, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

# ప్రజాస్వామిక దేశంలో గణతంత్ర దినోత్సవాలు

**డా.పోలం సైదులు,డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ**

**రామారెడ్డి జనవరి 25 (ప్రజా జ్యోతి)**



మనదేశంలో గణతంత్ర దినోత్సవమంటే రాజ్యాంగం అమలులోకి వచ్చినరోజని అర్థం.రాజ్యాంగమంటే భారతదేశాన్ని సార్వభౌమ,సామ్యవాద,లౌకిక,ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యంగా ప్రకటిస్తూ,పౌరులందరికీ సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం.అందుకే ప్రతియేటా జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకను ప్రతిచోట ఉపన్యాసాలతో ఘనంగా జరుపుకుంటున్నాము.కానీ ఆచరణలో అమలవుతున్నాయా ? అని ఎవరికీవారు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాల్సినవసరం ఎంతైనా ఉన్నది.రెండుశతబ్దాల బ్రిటిష్ పాలననుండి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే అందులోభాగంగానే 1946 జూలైలోనే డా.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగకమిటీ ఏర్పడితే డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మెన్ గా డా.బిఆర్ అంబెద్కర్ ఎన్నికయ్యారు.ఆ కమిటీలోని 299 సభ్యులు దాదాపు రెండుసంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు కష్టపడి ఎన్నోదేశాలు తిరిగి అక్కడి రాజ్యాంగాలను తిరిగేసి,ఎన్నో సమావేశాలు జరుపుకొని చర్చించుకోని,పలు సమస్యలకు పరిష్కార మార్గాలను చూపుతూ,బలహీన వర్గాలు,నిమ్న కులాలకు అండగా నిలుస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్నీ లిఖించడం జరిగింది.దానిని 1949 నవంబర్ 26 న భారతప్రభుత్వానికి అంకితంచేస్తే 1950 జనవరి 26 నుండి అమలులోకి తీసుకరావడం జరిగింది.ఇందులో ప్రదానంగా

ప్రజాస్వామ్యం ఎలా కొనసాగాలి ? పాలన ఎలా గావించాలి ? అభివృద్ధికి బాటలెలా వెయ్యాలి ?ప్రజలకు కావాల్సిన ప్రాథమికహక్కులేవి?ప్రతిఒక్కరి విధులేలా ఉండాలి ? అట్టడుగు వారిని ఎలా కాపాడాలి? స్వేచ్ఛ,సమానత్వం ఎలా చూపాలి ? దేశ సమగ్రతను ఎలా కాపాడాలి ? లౌకికతత్వాన్నికి,సోషలిజానికి ప్రాధాన్యతనిస్తూ దేశాభివృద్ధికి పాటుపడటమెలా?

భావప్రకటన స్వేచ్ఛ ఎలా ఉండాలి? లాంటి మరెన్నోప్రశ్నలకు సమాధానమే మన రాజ్యాంగం.దేశంలో నిమ్నవర్గాలపై ప్రత్యేకంగా దళితులపై పూర్తిగా అంటరానితనం,అస్పృశ్యత,అసమానత్వ విధానాలు వైదొలిగాయా అంటే సమాధానంలేని ప్రశ్నగా మిగిలిపోతుంది.ఇంకా ఆధిపత్యకులాల నీడలో నిమ్నకులాలు ఎలాంటి కష్టాలు,బాధలు,చీదరింపులను ఎదుర్కుంటున్నారో అందరికీ తెలిసిన విషయమే.వివక్షతకు చరమగీతం పాడుతూ,సమానత్వానికి,స్వేచ్ఛకు ప్రాముఖ్యతనిస్తూ,అధిపత్యకులాల అధీనంలో అష్టకష్టాలుపడుతున్న బహుజనులకు స్వేచ్ఛను కల్పిస్తూ,చదువుకోవడానికి బడులను,భూమిలేని నిరుపేదలకు వ్యవసాయం నిమిత్తం భూపంపిణి,ప్రజాస్వామ్యంలో భాగంగా ప్రతిఒక్కరికి ఓటుహక్కు కల్పిస్తూ,పాలనవకాశాలతోపాటు మహిళలకు పురుషులతో సమానంగా స్వేచ్ఛనుకల్పిస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి.కానీ ప్రజాస్వామ్యం నీడలో ఇంకా రాచరిక విధానమే కొనసాగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.ఇప్పటికి పలుచోట్ల పేద దళితబహుజనులపై జరిగే దాడులను చూస్తే ఈ సమాజం ఎటువైపుపయనమిస్తుందో అర్థంకాదు.గడిచిన పాతిక ఏళ్ళలో పేద దళితబహుజనులపై అత్యధికంగా కేసులు,హత్యలు,అత్యాచారాలు నమోదుకావడం చూస్తుంటే ఇంకా వివక్షత కొనసాగుతుందా ? అనే అనుమానం కలుగకమానని పరిస్థితి.ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే డా.బిఆర్ అంబేద్కర్ ఒక సామాజికవర్గానికి చెందినవారని,ఇలా మరికొందరి మహనీయులను ఎవరికివారు పంచుకోని ఆరాధించడం వారిమూర్ఖత్వమే అవుతుంది.తమ జీవితాలను అంకితంచేసి,సమాజ శ్రేయస్సుకోసం పాల్పడిన ప్రతిఒక్కరు మహనీయులే అవుతారు.అలాంటి వారిని యావత్తుదేశం ఆరాధించి,వారి గొప్పతనాన్నీ రాబోయే తరాలకు తెలియజేస్తూ,వాళ్ళను ఆదర్శంగా తీసుకోని వారుచేసిన బాటలో నడవడానికి ప్రయత్నించాలే తప్పా,ఇంకా కించపరిచే,దిగదార్చే పనులకు పూనుకోకూడదు.మహనీయులకు సరైన నివాళి సమర్పించాలంటే,వారికి సంబంధించిన ఏ కార్యక్రమమైన అంగరంగా వైభవంగా ఏర్పాట్లుచేసి,ఫోటోలకు,పత్రికల ప్రకటనలకు ప్రాధాన్యతనిస్తూ,ఇంకొకరిని దూషించడం కాదు.వారు కోరుకున్న సమాజనిర్మాణానికై తలపెట్టిన మార్గాలను ఎంచుకోని,పయనించి అనుకున్న లక్ష్యాలను చేరుకోని,సమాజ శ్రేయస్సుకు పాటుపడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.ఇప్పటికి పలుప్రాంతాలలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్స్ సహాయంతో పాలకవర్గంలోకి ప్రవేశించి,ఆధిపత్య కులాలవారికి కొమ్ముకాస్తూ,విగ్రహ రూపందాల్చి తమస్వార్థంకోసం పనిచేసేవారు పునరాలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.బహుజనులలో అగ్రస్థానాలకు ఎదిగిన వారందరు,తమప్రజల క్షేమం,సంక్షేమం,అభివృద్ధికి నోచుకోని పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఇప్పటికి అభివృద్ధికి నోచుకోలేని నిమ్న కులాలకుచెందిన బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఇంకా అణిచివేతకు గురవుతున్నారు.ఆయా సామాజికవర్గాలకు చెందిన వారెవ్వరన్నా అభివృద్ధిదిశలో పయనిస్తే,తనవారి గురించి ఆలోచించాల్సిన అవసరం ఉన్నది.ఎందుకంటే ఆనాడు మహనీయులు సైతం తమ స్వార్ధాలకనుగుణంగా ఆలోచిస్తే,నేడు ఈ స్వేచ్ఛ ఉండేదికాదు.కావున కనీస మానవత్వంతో ఆలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.సమాజంలో అత్యధిక జనాభా శాతం కలిగిన బహుజనులు నేడు అల్పసంఖ్యాక శాతం కలిగిన ఆధిపత్యకులాలకు చెందినవారి పాలనలో కొనసాగుతున్నారంటే వారియొక్క ఆలోచనవిధానాన్ని పసిగట్టక,వేరుచేసే విధానంలో విభజించి-పాలించే విధానాలకు దాసోహమై,చదువుకున్న అవివేకులా మారుతున్నారా ? అనే ఆలోచన కలిగిన ఆశ్చర్యంపోనక్కరలేదు.

రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్స్ పొందాల్సినంత మేరలో పొందలేకపోయిన, ఉన్నదాంట్లో సైతం ఆర్థికపరిస్థితుల కారణంగా కొన్ని కుటుంబాలకే పరిమితమై,ఐక్యతను దెబ్బతీస్తుంటే,రాజ్యాంగంలోని లొసుగులను అడ్డంపెట్టుకోని ఈపెత్తనం చేయడం దేనికి నిదర్శనమే ఆలోచించాలి.నేడున్న పరిస్థితులలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయి.ప్రపంచీకరణలో నేపథ్యంలో భూగోళమంతా కుగ్రామంగా తయారయ్యింది.రోజురోజుకు పేట్రేగిపోతున్న శాస్త్ర,సాంకేతికపరిజ్ఞానం వలన ఎక్కడ ఏంజరిగిన క్షణాల్లో తెలిసిపోతుంది.ఇంట్లో కూర్చోని ప్రపంచానికి సంబంధించిన సమాచారాన్ని అరచేతిలో తెలుసుకునే వీలున్నప్పుడు,సమాజంలో ఏం జరుగుతుంది ?ఎలా జరుగుతుంది?సత్య,అసత్యాలను బేరీజువేయడం లాంటి పనులు చేయకుండా,పక్షపాతధోరణితో,స్వార్థపు ఆలోచనలతో,మానవత్వాన్ని సైతం మంటగలిపి మనుగడసాగించడం ఎంతవరకు సబబుయే పునరాలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.నేడున్న యువత విలువైన సమయాన్నీ కాలక్షేపంతో వృధాచేయకుండా,మహనీయుల గురించి తెలుసుకుంటూ,వారి ఆలోచన విధానాన్ని అనుసరించే విదంగా మార్పుచెందాలి.అంతేగానీ మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు వచ్చినప్పుడు పేపర్లో ప్రకటనలకో,ఫోటోలుదిగి సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసి,లైక్లు,కామెంట్లకు పరిమితంగాకుండా వారియొక్క భావజాలాన్ని అందిపుచ్చుకోని,వారుచూపిన దారుల్లో నడిచినప్పుడే వారికి అసలైన గౌరవం ఇచ్చినట్లవుతుంది.కావున ప్రతిఒక్కరు మహనీయులను ఆదర్శంగా తీసుకోని ఆచరణలో మమేకమై సమసమాజ నిర్మాణానికి పూనుకుంటేనే ఇలాంటి దినోత్సవాలకు విలువనిచ్చినవారవుతారని గ్రహించాలి.

## మండల స్థాయి మహిళా సమైక్య సమావేశం

**భిక్కనూరు జనవరి 25 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం సాయిలు ఆధ్వర్యంలో మండల స్థాయి మహిళా సమైక్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సమైక్య పనితీరు, నిర్వహణ విధానం, సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిఆర్పిలు పుష్ప,రాజ్యలక్ష్మి పాల్గొని రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటి రోజు మండల సమైక్య సమావేశం ఎలా జరుగుతుందో పరిశీలించి,సమావేశ నిర్వహణలో అవకతవకలను గుర్తించారు. రెండవ రోజు మొదటి రోజున గమనించిన అంశాల ఆధారంగా శిక్షణను అందించారు. ఈ శిక్షణలో ముఖ్యంగా సమావేశంలో కూర్చునే విధానం, ఎజెండాలో ఉండవలసిన అంశాలు, సబ్ కమిటీల ఏర్పాటు, బ్యాంకు లింకేజీల విధానం, శ్రీనిధి బకాయిల రికవరీ కమిటీల పాత్ర వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రాజమణి, కోశాధికారి సునీత, అన్ని గ్రామాల అధ్యక్షులు, సీసీలు, అకౌంటెంట్లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.



## అప్పుల భారంతో శ్యామయ్య బలవన్మరణం

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 25**



నిజాంసాగర్ మండలం మంగ్లూర్ గ్రామంలో శనివారం సాయంత్రం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గైని శ్యామయ్య (44) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్యామయ్య గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ ఘటనపై ఎస్ఐ శివకుమార్ వివరాలు వెల్లడించారు. ఇటీవల శ్యామయ్య నూతనంగా ఇల్లు నిర్మించుకోవడం, ట్రాక్టర్ కొనుగోలు చేయడంతో అప్పుల భారం పెరిగిందన్నారు. అప్పుల ఒత్తిడిని తట్టుకోలేకే ఆయన ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు మృతుడి కుమారుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో మంగ్లూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శ్యామయ్య మృతిపై గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబం పేద పరిస్థితుల్లో ఉండటాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ నర్మల రాజు రూ.10,000, పంచాయతీ కార్యదర్శి రమ్యశ్రీ రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా గ్రామస్తులు కూడా విరాళాలు అందించడంతో మొత్తం రూ.32,000లను మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులను ఓదార్చారు

## అచ్చంపేటలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభం



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 25**

జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే చేతుల మీదుగా నిజాంసాగర్ మండల పరిధిలోని అచ్చంపేట్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. అనంతరం టిఆర్ఎస్ పార్టీ 2026 డైరీ, క్యాలెండర్?లను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ... గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా టిఆర్ఎస్ పనిచేస్తోందన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని, రానున్న రోజుల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, అచ్చంపేట్ మాజీ సొసైటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, రమేష్ గౌడ్, అచ్చంపేట్ పార్టీ అధ్యక్షులు గుమస్తా శ్రీనివాస్, సత్యనారాయణ, గౌరయ్య, సురేష్ గౌడ్, సుభాష్ గౌడ్, కిరణ్, నాగేంద్ర ప్రసాద్, గ్రామ టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు మహేష్?తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా సాగి, పార్టీ కార్యాలయం గ్రామ రాజకీయాల్లో కీలక కేంద్రంగా మారనుందని నాయకులు అభిప్రాయపడ్డారు.



# తిరుమలయ్య స్వామి జాతర సంబరాలు





-చల్మెడ శివార్లలో స్వామికి ప్రత్యేక పూజలతో జాతర
- చాలా పురాతన ప్రాశస్త్యం కలిగిన ఆలయం
- రెండు రోజులపాటు కొనసాగనున్న సంబరాలు

**భిక్కనూరు జనవరి 25 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని ఇస్సన్నపల్లి, చల్మెడ గ్రామ శివారులలో గల కోరిన కోరికలు తీర్చే అతి పురాతన చరిత్ర కలిగిన తిరుమలయ్య స్వామి ఆలయంలో రథసప్తమిని రోజున ఉత్సవమూర్తుల ఊరేగింపుతో, ప్రారంభమై ఎడ్లబండ్ల తో మొక్కులు అప్పజెప్పి స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ జాతర రెండు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ మహా జాతరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ జాతరకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె యాదగిరి, మండల మాజీ వైస్ ఎంపీపీ యాదగిరి, అంజయ్య, కృష్ణ, యాదగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మండల సమైక్య కార్యాలయంలో స్టేట్ సిఆర్పిల శిక్షణ విజయవంతం





**కామారెడ్డి రూరల్ జనవరి 25 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండల సమైక్య కార్యాలయంలో స్టేట్ సిఆర్పిల రెండవ రోజు శిక్షణ విజయవంతంజాతీయ ఓటర్స్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన డిపిఎం సురేష్ కుమార్కామారెడ్డి మండల సమైక్య కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షులు గోదావరి అధ్యక్షతన స్టేట్ సిఆర్పిలతో నిర్వహించిన రెండవ రోజు శిక్షణ కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సమైక్య వ్యవస్థను గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేయడం, స్వయం సహాయక సంఘాల పాత్రను పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్ధవంతంగా చేరవేయడంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్స్ దినోత్సవం పురస్కరించుకుని డిపిఎం సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విలువను గుర్తించి, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గ సభ్యులు, ఎస్ఎస్ సభ్యులు, స్టేట్ సిఆర్పిలు విశ్వనాథం, గంగారెడ్డి, శ్రీనివాస్, సమైక్య సిబ్బంది లతా, సవిత, పర్యవేక్షణ సిబ్బంది లావణ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సాధికారత, ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధిలో సమైక్య పాత్ర మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి శిక్షణలు నిరంతరం నిర్వహించడం ద్వారా గ్రామీణాభివృద్ధి వేగవంతం అవుతుందని వారు పేర్కొన్నారు.

# మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం

**రామారెడ్డి జనవరి 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ ఉమలత మాట్లాడుతూ..!
భారతదేశంలో ప్రతి ఏటా జనవరి 25న "జాతీయ ఓటర్ల దినోత్సవం ఎంతో ఘనంగా జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 25, 2026 న దేశవ్యాప్తంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు.
?ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక నినాదంతో ఈ రోజును జరుపుకుంటారు.
నా భారత్, నా ఓటు,భారత ప్రజాస్వామ్యానికి పౌరుడే కీలకం"అని నినాదంతో భారత ఎన్నికల సంఘం1950 జనవరి 25న ఏర్పడింది. దీనికి గుర్తుగా 2011 నుండి ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయించడం మరియు ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ?ఓటరు గుర్తింపు కార్డులు కొత్తగా నమోదైన యువ ఓటర్లకు 'ఎపిక్' కార్డులను పంపిణీ చేస్తారు.?ప్రతిజ్ఞ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఓటర్ల తో ప్రతిజ్ఞ చేయిస్తారు.
"నిర్భయంగా, కులమతాలకు అతీతంగా, ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేస్తాం" అని అందరూ ప్రతిజ్ఞ చేస్తారు.
?జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ భారత పౌరులమైన మేము, ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల గౌరవాన్ని నిలబెడతామని, మతం, జాతి,



కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము. అని ఈ కార్యక్రమ ఉద్దేశం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు, నాయకులు, విద్యార్థులు, ఆర్ ఐ రవికాంత్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**కామారెడ్డి టౌన్ జనవరి 25( ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు8వ వార్డు , హౌసింగ్ బోర్డ్ కాలనీలో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. జనసేన పార్టీ కి చెందిన కామారెడ్డి బిచ్కుంద ,బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలకు సంబంధించిన జనసైనికులు హాజరయ్యారు. 8వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థి నర్సాగౌడ్ జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం , దినేష్ జీవన్ నాయక్ శ్రీకాంత్ తోకలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సా గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ప పోటీ చేస్తుంది. జనసేన కార్యకర్తలు అభిమానులు సహకారంతో పోటీ చేస్తున్న వార్డుల్లో గెలుపు దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం ,జాజారీ దినేష్, మల్లేశం, జీవన్ నాయక్, శ్రీకాంత్, కోలా శరత్, లింగంపేట్ మల్లికార్జున్, బిచ్కుంద పవన్ కళ్యాణ్, సుభాష్, రాజ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై పోలీసుల హెచ్చరిక

గాంధారిలో అవగాహన సదస్సు




**గాంధారి జనవరి 25 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని ఆదివారం మార్కెట్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. "మీ భద్రతే మా బాధ్యత -- అర్రివ్ ఏలైవ్" కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ అవగాహన సదస్సులో హెల్మెట్ ధరించడం వల్ల కలిగే రక్షణ గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గాంధారి ఎస్?.ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు.

## జాతీయ పతాక వేడుకలకు సర్వం సిద్ధం

### - సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్




**రామారెడ్డి జనవరి 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉపసర్పంచ్ నవీన్, కార్యదర్శి ప్రశాంత్, పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధులు, డ్రైనేజీలు శుభ్రం చేయించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలోని జాతీయ నాయకుల విగ్రహాలకు రంగులు వేయడం జరిగింది. ఈ యొక్క 26 జనవరి పత్తాకావిష్కరణ నూతన పాలకవర్గం కొలువుదీరిన పిదప మొదటిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ యొక్క కార్యక్రమానికి గ్రామ ప్రజలు హాజరుకావాలని పాలకవర్గం తెలపడం జరిగింది.

# కామారెడ్డిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

## ప్రభుత్వ సలహాదారుడు షబీర్ అలీ



**కామారెడ్డి టౌన్ జనవరి 25 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీలలో బీటీ రోడ్ల పనులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారం ప్రారంభించారు. కామారెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. కామారెడ్డి పట్టణం మున్సిపాలిటీ నీ కార్పొరేషన్ కు దీటుగా అభివృద్ధిలో పరుగులు తీయించడమే తన లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కామారెడ్డి ప్రజలు ఈ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపాలిటిపై కాంగ్రెస్ విధంగా సహకరించాలని కోరారు. కామారెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, దశలవారీగా కామారెడ్డి రాష్ట్రంలో మోడల్ కామారెడ్డిగా ఏర్పాటు చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ప్రజలు సహకరించి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయవాది ఖాద్రి సేవలు వెలకట్టలేనివని.



**నాగిరెడ్డిపేట్,జనవరి25(ప్రజాజ్యోతి):**
లింగంపేట మండలానికి చెందిన మొహ్మద్ మోయిన్ అహ్మద్ ఖాద్రి న్యాయవాది సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర మాజీ జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.
ఆదివారం నారాయణగూడలోని న్యాయవాది కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మనోహర్ రెడ్డి న్యాయవాదిని మర్యాదపూర్వకంగా కలిసి,ఆయన చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సదరు న్యాయవాది కోర్టుల్లో న్యాయవాద వృత్తిని అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తూ, మరోవైపు కులమతాల మధ్య ఎలాంటి తారతమ్యం లేకుండా సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆలయాల నిర్మాణం, గుడుల అభివృద్ధికి సహకారం అందించడంతో పాటు, పేదలు ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు అవసరమైన ఖర్చులకు ఆర్థిక చేయూత అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారని కొనియాడారు.న్యాయవాది చేస్తున్న సేవలు డబ్బుతో కొలవలేనివని, ఇలాంటి వ్యక్తులే సమాజంలో సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందిస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సామాజిక సేవలు చేపట్టాలని కోరుతూ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు.

# నేరల్ తాండాలో ఇందిరమ్మ చీరల పంపిణీ





**గాంధారి జనవరి 25 (ప్రజాజ్యోతి)**
స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు గాంధారి మండలంలోని నేరల్ తాండాలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీ రాములు, తాండా మహిళా అధ్యక్షురాలు రాథోడ్ లక్ష్మి, స్థానిక మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్ పాల్గొని డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మమ్మ గ్రూప్?కు చెందిన మహిళలు చీరలను స్వీకరించారు. ఈ గ్రూప్?కు అధ్యక్షురాలిగా బస్సి కమలబాయి (వార్డు మెంబర్) కాగా, సభ్యురాలిగా బస్సి సరితా, కన్వర్ సింగ్ వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రశంసలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు నేరల్ తాండాలో భరద్వాల్ ప్రేమ్ సింగ్ ఇందిరమ్మ ఇల్లు మార్కెట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్థానిక సర్పంచ్ రవీందర్, ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్సి బంతియా, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీను నాయక్, జవర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు ఓటుకొరకు నమోదు చేసుకోవాలి.

**కమ్మర్ పల్లి జనవరి 25,ప్రజా జ్యోతి**
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కమ్మర్ పల్లి మండలం కొనసాంధర్ పాఠశాల లో లో ఓటర్లు ప్లాడ్జ్ చేశారు. 18 సంవత్సరాలు నిండిన అందరు ఓటరుగా నమోదు చేసుకోవాల్ని ఓటు విలువ గురించి విద్యార్థుల వివరించారు.ఇందులో సర్పంచ్ రాకేష్, ఉప సర్పంచ్, హెచ్?ఎం మదుపాల్ .ఉపాధ్యాయులు మరియు కార్యదర్శి పాల్గొల్పారు

## నేరల్ తండా లగ్గీరామ్ నాయక్ మృతికి సంతాపం తెలిపిన నాయకులు



**గాంధారి జనవరి 25 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని నేరల్ తండాకు చెందిన దేవిసింగ్ ఆటోమొబైల్ షాప్ యజమాని తండ్రి లగ్గిరాం నాయక్ ఇటీవల పరమపదించారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే వివిధ ప్రజాప్రతినిధులు, నాయకులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతి చెందిన లగ్గిరాం నాయక్ కుమారులు బన్య, జీవన్?లతో పాటు ఇతర కుటుంబ సభ్యులను మాజీ వైస్ ఎంపీపీ చందా నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా గాంధారి మాజీ జడ్పీటీసీ తానాజీ రావు, గాంధారి మాజీ ఎంపీటీసీ పతి శీను, గాంధారి మాజీ ఉప సర్పంచ్ కొమ్ముల రమేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దొల్లు సాయిలు, స్థానిక ఉప సర్పంచ్ రాథోడ్ నెహ్రూ, మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్, బెజగం గంగాధర్ సేట్, ప్రహ్లాద్ పటేల్, తిప్పరం దౌలత్ రాం, రవీందర్ నాయక్, వెంకట్, తార్య దసర్య, బాస్య కళ్యా గారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..



**నాగిరెడ్డిపేట్, జనవరి 25(ప్రజాజ్యోతి):**
జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై గ్రామపంచాయతీ వద్దల ప్రతిజ్ఞ నిర్వహించారు. మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధంతో సమానం అని, ఓటు హక్కు మన రాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహమ్మద్, జూనియర్ అసిస్టెంట్ సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ముత్యాల సునీల్ కుమార్

**మెండోరా: జనవరి/25 (ప్రజా జ్యోతి)**
ఇటీవల జరిగిన ప్రమాదంలో చిట్టెడి చిన్న గంగారం మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించిన ఆయన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవీయతను చాటారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారెడ్డి, మోహన్ రెడ్డి, రాజన్న, అశోక్, రాజు, మౌలానా, శ్రీనివాస్ పాల్గొన్నారు. ముత్యాల సునీల్ కుమార్ చేసిన సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# మున్సిపల్ ఛైర్మెన్ పై పునరాలోచన.చేస్తారా?

- వినయ్ రెడ్డి సతీమణి అనన్యరెడ్డి ని
- రంగంలోకిదించే ప్రయత్నం లోనాయకులు
- జనరల్ మహిళా రిజర్వ్ కావడం తో ఆలోచన
- ఇంచార్జ్ ఒదలో గెల్పించే అవకాశం !
- రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎంతో ఉపయోగం
- అధిష్టాన్నాన్ని ఒప్పిస్తే గెలువు అనుకూలమే






**ఆర్మూర్,(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్,మున్సిపల్ ఎన్నికలు సమిపిస్తుండడంతో ఆర్మూర్ లో రాజకీయం వేడెక్కుతోంది ఛైర్మెన్ పదవి జనరల్ మహిళా రిజర్వ్ కావడం తో ఆశవహుల్లో పోటీ నెలకొంది 36 వార్డుల్లో పోటీ ఉండబోతుంది కాంగ్రెస్ పార్టీ టికెట్ లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలోసర్వ్ చేపట్టి గెలిచే వారికే బిఫామ్ లు దాక్కే అవకాశం ఉంది కాంగ్రెస్ పార్టీ లో సభ్యత్వం ఉండి పార్టీకి ప్రజలకు సేవచేసేవారికి టికెట్ దక్కే అవకాశం ఉంది ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా కొనసాగుతున్న వినయ్ రెడ్డి,కూడా ఆర్మూర్ మున్సిపల్ పై పట్టున్న నాయకుడే కాబట్టి ఇప్పటి నుండే మున్సిపల్ లో పలు కార్యక్రమలతో బిజీగా ఉన్నారు.మున్సిపల్ పీఠం కాంగ్రెస్ వశం కావాలని వార్డులవారిగా ప్రజలాను మమేకం చేస్తున్నారు. ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓటమి చెందినప్పటికి దిగులు చెందక పార్టీకి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలను ప్రజలకు చేరుస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారు. సిఎం సహాయనిది నుండి అధిక మొత్తం లో ప్రజలకు ఆర్థిక సహాయన్ని అందించారు.ఇంకా అధికారం ఉంటే ఆర్మూర్ అభివృద్ధి ఎంతో చెందేది అధికారం కావాలంటే వినయ్ రెడ్డి సతీమణిని ఆర్మూర్ మున్సిపల్ ఛైర్మెన్ గా రంగంలోకి దించే పునరాలోచన చేస్తారా?

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మదిలో మాట**
**- ఛైర్మెన్ స్థానం కష్టపడి గెలిపించుకుంటాం**

ఆర్మూర్ మున్సిపల్ ఛైర్మెన్ స్థానం గెలవడం ఇప్పుడు మన ముందున్న లక్ష్యం అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీనుంచిపోటీచేసి ఓటమి చెందినా వినయ్ రెడ్డి, ప్రస్తుతం ఆర్మూర్ లో అనాదికారికంగా కేవలం ఆయొక్క పార్టీనియోజకవర్గ ఇంచార్జ్ గా మాత్రమే కొనసాగుతున్నారు.అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అయి నప్పటికీ వినయ్ రెడ్డి కి మాత్రం ప్రోటోకల్ వర్తించడం లేదు అది కార్యకర్తల కు నచ్చడం లేదు అధికారికంగా పనులు ప్రారంభోత్సవాలు చేయడానికి ఇంచార్జ్ ఆ పదవి సరిపోదు అధికారం కావాలంటే వినయ్ రెడ్డి సతీమణి ని మున్సిపల్ఎన్నికల్లో పోటీ చేయించి గెలిపించలని నాయకులు కార్యకర్తలు మనోవేదనలోఉన్నారు. అధికార హోదా కోసం అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలవడానికి మరొక్కసారి కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారం లోకి తీసుకరావడానికి ఈ పదవి ఎంతో ఉపయోగంగా మరే అవకాశం ఉంది వచ్చిన అవకాశన్ని కళ్ళముందే వదులుకోకుండా వినయ్ రెడ్డి, ని ఒప్పించి అనన్య రెడ్డి,ని గెల్పించుకొని ఆర్మూర్ మున్సిపల్ ఛైర్మెన్ హోదాలో సిటుపై కూర్చోబెడతాం అని వినయ్ రెడ్డి,అభిమానా నాయకులు కార్యకర్తలు తమ ఆవేదన ను పంచుకన్నారు. ప్రస్తుతం ఆర్మూర్ లో పోటీ కి వార్డుల కోసం వెతుకుతున్న ఆశవహులు నోటిఫికేషన్ వస్తే తప్ప వార్డు లా వారీగా ఏ పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తున్నారో తెలిసే అవకాశం ఉంది నోటిఫికేషన్ కోసం ఆశవహులు ఎదురుచూస్తున్నారు.

## నేడు గణతంత్రంగా నిలిచిన రోజు

### భారత స్వయంపాలనకు గుర్తు జనవరి 26

### ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం



నిజామాబాద్ రూరల్: జనవరి, 25 (ప్రజా జ్యోతి) ఒకప్పుడు భారత్ ఒక పెద్ద కుటుంబంలా ఉండేది. ప్రజలంతా కలసి జీవించినా, దేశ పాలన మాత్రం వారి చేతుల్లో ఉండేది కాదు. బ్రిటిష్ పాలనలో భారతీయులకు తమ దేశాన్ని తాము పాలించే హక్కు లేకుండా పోయింది. స్వేచ్ఛ కోసం ఎన్నో ఏళ్ల పాటు సాగిన ఉద్యమాలు, అనేకమంది త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15న భారత్?కు స్వాతంత్ర్యం లభించింది.అయితే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఒక కీలక ప్రశ్న మిగిలింది..."ఇప్పుడు ఈ దేశాన్ని ఏ నియమాలతో నడపాలి?"ఈ ప్రశ్నకు సమాధానంగా దేశానికి ఒక బలమైన రాజ్యాంగం అవసరమైంది.

**రాజ్యాంగ రూపకల్పన**

డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి నాయకత్వంలో అనేకమంది మహానుభావులు కలిసి భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. ప్రతి పౌరుడికి హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కలగాలని లక్ష్యంగా పెట్టుకొని ఈ రాజ్యాంగం రూపొందింది. ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచేలా, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి అంశాన్ని జాగ్రత్తగా చర్చించి రూపొందించారు.

**గణతంత్రంగా భారత ఆవిర్భావం**

రాజ్యాంగం సిద్ధమైన అనంతరం 1950 జనవరి 26న అది అమల్లోకి వచ్చింది. ఆ రోజుతో భారత్ నిజంగా"ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలే పాలించే దేశం"గా అవతరించింది. అందుకే జనవరి 26ను దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారు.

**గణతంత్ర దినోత్సవం సందేశం**

ఈ రోజు ప్రతి భారతీయుడికి కొన్ని మౌలిక సత్యాలను గుర్తు చేస్తుంది.మన దేశం ఎవరి దయతో కాదు---మన హక్కులతో నిలబడిందని,
ప్రతి పౌరుడూసమానమని,దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిదని స్పష్టం చేస్తుంది.దేశభక్తి పండుగప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా జాతీయ జెండా ఎగరేసి, పరేడ్?లు నిర్వహిస్తూ, దేశభక్తిని పునఃస్మరిస్తారు. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు
మన స్వయంపాలనకు గుర్తు,మన గౌరవానికి ప్రతీక,మన భారత గణతంత్రానికి పుట్టినరోజు

# పుట్టిన ఊరికి తిరిగొచ్చిన ఋణం

### చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ.15 లక్షలతో దువ్వూరి సంజీవరెడ్డి ఆదర్శ సేవ

**నిజామాబాద్ రూరల్: జనవరి, 25 (ప్రజా జ్యోతి)**

మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా... తన పుట్టిన ఊరు, మొదట అడుగులు వేసిన పాఠశాలను మరిచిపోకూడదని నిరూపించారు. సిరికొండ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ దువ్వూరి నర్సయ్య కుమారుడు దువ్వూరి సంజీవరెడ్డి. చిన్ననాటి జ్ఞాపకాలు, చదువు ఇచ్చిన వెలుగు పట్ల కృతజ్ఞతతో ఆయన ముందుకొచ్చి, సిరికొండ జెడ్పిహెచ్ఎస్ సెకండరీ పాఠశాలలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూ.15 లక్షల సొంత నిధులతో టాయిలెట్లు, బాత్రూముల నిర్మాణాన్ని చేపట్టడం ప్రశంసనీయంగా మారింది.

**బాల్యం నుంచి బిల్డర్ స్థాయి వరకు ప్రయాణం**

సంజీవరెడ్డి 1989--90 విద్యాసంవత్సరాల్లో సిరికొండ జెడ్పిహెచ్ఎస్ సెకండరీ పాఠశాలలో 8వ తరగతి వరకు విద్యనభ్యసించారు. ఆ తర్వాత 9వ, 10వ తరగతులు ప్రైవేట్ పాఠశాలలో నర్సింగ్?లో పూర్తి చేశారు.
ఇంటర్మీడియట్?ను గుంటూరులో, ఇంజినీరింగ్?ను అనంతపురంలో పూర్తి చేసిన ఆయన, 2000 సంవత్సరం నుంచి 2016 వరకు సాఫ్ట్?వేర్ రంగంలో విజయవంతంగా పనిచేశారు. అనంతరం బిల్డర్ రంగంలోకి అడుగుపెట్టి, ప్రస్తుతం హైదరాబాద్ మియాపూర్ పరిధిలోని కోకాపేట్ ప్రాంతంలో స్థిరపడి నిర్మాణ రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు.

**పాఠశాల సమస్యలు తెలిసి స్పందన**



సిరికొండ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు తగిన టాయిలెట్, బాత్రూమ్ సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న సంజీవరెడ్డి, ఈ సమస్యకు తక్షణమే స్పందించారు.
ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూడకుండా, తన సొంత డబ్బులతోనే నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ పనులు ఆయన తండ్రి అయిన మాజీ సర్పంచ్ దువ్వూరి నర్సారెడ్డి గారి జ్ఞాపకార్థంగా చేపట్టడం విశేషంగా నిలిచింది.

**గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సందేశం**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన సంజీవరెడ్డి,"నేను ఈ స్థాయికి చేరుకున్నాను అంటే దానికి ప్రధాన కారణం చదువే. చదువు నన్ను నిలబెట్టింది. మీరు కూడా ఎలాంటి ఆటంకాలకు లోనుకాకుండా చదువును మధ్యలో వదలకుండా ఉన్నత విద్యను అభ్యసించాలి" అని సూచించారు.
తల్లిదండ్రులకు గర్వకారణంగా మారేలా, తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే భవిష్యత్తులో తామూ ఎదిగిన తర్వాత, తాము చదువుకున్న పాఠశాలలు, పుట్టిన గ్రామాలకు సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.



**గతంలోనూ అనేక సేవా కార్యక్రమాలు**

దువ్వూరి సంజీవరెడ్డి సేవలు పాఠశాలకే పరిమితం కావని గ్రామస్తులు చెబుతున్నారు. గతంలో శ్రీలంక రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం మహిళలకు 5, పురుషులకు 5 టాయిలెట్లు నిర్మించడంతో పాటు, బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదిని కూడా నిర్మించారు. ఈ సేవలు భక్తుల నుంచి విశేష ప్రశంసలు పొందాయి.

**చదువే మూలమని స్పష్టం**

గ్రామానికి సేవ చేయగలుగుతున్నానంటే దానికి మూలం చదువేనని సంజీవరెడ్డి స్పష్టం చేస్తున్నారు."చదువు వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. ప్రతి విద్యార్థి చదువుతో ముందుకు వెళ్లాలి. అప్పుడే గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయి" అని ఆయన పేర్కొన్నారు.

**గ్రామ ప్రజల హర్షం**

పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా అభివృద్ధి పనులు చేపడుతున్న దువ్వూరి సంజీవరెడ్డి సేవలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిరికొండ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# విషపు కోరల నడుమ గాల్లో దీపాలుగా ప్రజల ప్రాణాలు

-- పల్లెల్ని వెంటాడుతున్న ఫార్మా కంపెనీలు
-- పచ్చని పొలాలపై ఫార్మా కంపెనీల పాగా
-- విష పరిశ్రమలు మాకు వద్దు
-- ప్రజల మద్దతుతో జేఏసీ దిశగా అడుగులు




భిక్కనూరు జనవరి 25 (ప్రజాజ్యోతి)

మట్టిలో బంగారాన్ని పండించే సారవంతమైన భూములను ప్రైవేటు వ్యక్తులు డబ్బును ఎరగా చూపి గ్రామీణులను ఆకట్టుకొని భూములను విషపు పరిశ్రమలకు ఆనవాళ్లుగా మారుస్తున్న సంఘటనలు కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలో చోటు చేసుకుంది. ఇదివరకే ప్రజా సేకరణ పేరుతో అతిపెద్ద కార్యక్రమాన్ని చేపట్టగా 18 మండలాల ప్రజలు,యువకులు పరిశ్రమలకు వ్యతిరేకంగా గలమెత్తారు. ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న బిక్కనూరు మండలంలోని పరిసర గ్రామాలను విషపు ఫ్యాక్టరీల అనుమతితో కాలుష్యపు కోరల్లోకి నెట్టేస్తే చూస్తూ ఊరుకోమని, ఆదివారం రోజు శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ సమీపంలోనీ వీరభద్ర స్వామి ఆలయంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, యువకులు సుమారు 150 మంది వారి నిరసన గర్జన వినిపిస్తూ,పరిశ్రమలను అడ్డుకోవడానికి మండల జేఏసీ ని ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

**-- పరిశ్రమ ఏర్పాటుతో వాటిల్లే ప్రమాదాల పై చర్చ**

భూమిని నమ్మి వ్యవసాయంపై ఆధారపడిన వారికి ప్రత్యామ్నాయం లేకుండా పోతుంది. పరిశ్రమల ఏర్పాటుతో స్థానికుల ప్రయోజనాలను విస్మరించి, ఆక్రమణలకు దారి తీయడం జరుగుతుంది. గ్రామీణుల జీవనశైలి పై దెబ్బ తీయడంతో పాటు, మరుగున పడుతున్న చేతివృత్తులు కనుమరుగైపోతాయి. గతంలో చిన్న పరిశ్రమగా మొదలైన ఎంఎస్ఎన్ పరిశ్రమ 300ఎకరాల్లో పాగా వేసి గ్రామీణ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తోంది. ఇందులో భాగంగానే 150 ఎకరాల అసైన్మెంట్ భూమి పరిశ్రమ చేతిలో ఉన్న రెవెన్యూ సిబ్బంది పసిగట్టకపోవడం సిగ్గుచేటు. ఏం ఎస్ ఎన్, రాఘవ, విజయ కంపెనీలు చాలవు అన్నట్టు నూతనంగా ఫ్యూజన్ ఫార్మా కంపెనీ స్తపిస్తూ విషపు కోరల్లో మండలం తో పాటు, చుట్టుప్రక్కల మండలాలకు సైతం భావితరాల్లో నష్టం వాటిల్లుతుందని గుర్తించకపోవడం ప్రభుత్వ అవివేకమా? లేక పర్యావరణ శాఖ చేతకానితనమా? అని ఈ సమావేశంలో చర్చించారు. ఈ విషయమై మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి పరిశ్రమకు వ్యతిరేకంగా ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ప్రకటించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ కన్నెగంటి రవి, ప్రతినిధులు కొండల్ రెడ్డి, విజయ్ కుమార్,నబి అన్ని గ్రామాల రైతులు, యువత పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం




**రెంజల్,జనవరి/25 (ప్రజా జ్యోతి):**

16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రెంజల్ మండల కేంద్రంలో గల తహసిల్దార్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, కలిసి రెంజల్ తహసీల్దార్ కార్యాలయం నుండి సాటాపూర్ చౌరస్తా వరకు జాతీయ ఓటర్ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు పజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో మనం భాగస్వాములవుదాం ఓటరు అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమైనది 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని అన్నారు. ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును నీతి నిజాయితీ నిబంధనతో ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో పెరిగిన రాజకీయ వేడి



**బోధన్ జనవరి 25 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ సలహాదారుడు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పర్యటన బోధన్ పట్టణంలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారి తీసింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ఎమ్మెల్యే కాన్వాయ్?ను అడ్డుకున్నారు. "గో బ్యాక్ సుదర్శన్ రెడ్డి" అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనలో, కాంగ్రెస్ ప్రభుత్వం బోధన్ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని నాయకులు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ హయాంలో మంజూరై, ప్రారంభమైన అభివృద్ధి పనులకు ఇప్పుడున్న ప్రభుత్వం ప్రారంభోత్సవాలు నిర్వహించడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని మండిపడ్డారు.

గత రెండేళ్లుగా కాంగ్రెస్ పాలనలో బోధన్?కు ఒక్క కొత్త అభివృద్ధి ప్రాజెక్టు కూడా రాలేదని, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా పాత పనులకు కొత్త లేబుళ్లు అంటిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ఈ క్రమంలో ఆందోళనకారులు కాన్వాయ్ వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేయగా, పోలీసులు అప్రమత్తమై వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనతో బోధన్ పట్టణ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. కాంగ్రెస్--బీఆర్ఎస్ మధ్య పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తత రాబోయే రోజుల్లో మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశముందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి సభ గడ్కోల్ లో జనవరి 31న




నిజామాబాద్ రూరల్: జనవరి, 25 (ప్రజా జ్యోతి)

సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి సభను జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి బాలయ్య పిలుపునిచ్చారు. సిరికొండ మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

భారతదేశంలో 1925 డిసెంబర్ 20న కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, అప్పటి నుంచి రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళల సమస్యలపై ఉద్యమాలు సాగిస్తూ అనేక విజయాలు సాధించిందన్నారు. జిల్లాలో మిగులు భూముల పంపిణీ, నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు, గుట్కా నిషేధం వంటి అంశాలపై పోరాటాలు చేశామని తెలిపారు. గడ్కోల్ గ్రామం భూ సమస్యలు, తునికాకు ఉద్యమాలకు కేంద్రంగా నిలిచిందని, ఇక్కడే కామ్రేడ్ పిట్లం ఎల్లన్న అమరత్వం పొందారని గుర్తు చేశారు. సమాజంలో దోపిడీ ఉన్నంతకాలం వర్గరహిత సమాజం కోసం పోరాటం కొనసాగుతుందని బాలయ్య అన్నారు.

ఈ సభలో ముఖ్య అతిథిగా న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు బండారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పాల్గొంటారని, సభకు ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ప్రదర్శనలు ఇస్తారని చెప్పారు.

ఈ పాత్రికేయుల సమావేశంలో గులామ్ హుస్సేన్, నిమ్మల చిన్న గంగాధర్, షార్, సంజీవ్, నర్సాగౌడ్, నడిపెన్న తదితరులు పాల్గొన్నారు.

# మా రుణం తీర్చుకున్నాం అంటున్న రేకులపల్లి పాలకవర్గం

**ధర్పల్లి :జనవరి/ 25 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం రేకులపల్లి లొ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం,రేకులపల్లి సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, పది మంది వార్డు సభ్యులు వారి ఊర్లో గల పాఠశాలకు రంగులు వేయించి అందంగా తీర్చిదిద్దారు పాఠశాల మనది అనుకున్న వెంటనే దాని రూపురేఖలు మార్చిన అందరికీ ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు కరుణాసాగర్, సుమలత, వనిత, సత్యనారాయణ, లతా, సావిత్రి, దాసు గౌడ్, మైపాల్, ధర్పల్లి గంగాధర్, కన్నతల్లి పాల్గొన్నారు







# కాంగ్రెస్ లో చేరిన పండిత్ ప్రేమ్



ఆర్మూర్, జనవరి 25(ప్రజాజ్యోతి)

ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జీ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నాతో పాటు పట్టణంలోని 32,33 వార్డు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆర్మూర్ బల్దియాపై కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తం అని కాంగ్రెస్ లో చేరిన పండిత్ ప్రేమ్, అలాగే ఇతర నాయకులు అన్నారు.